

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 14-12-2024 | సంపుటి - 21 | సంచిక -236 | రూ : 4 | పేజీలు: 8




## తెలంగాణలో రేపటి నుంచి గ్రూప్-2 పరీక్షలు

- రెండు రోజులపాటు నాలుగు పేపర్లు

హైదరాబాద్: రాష్ట్రంలో 783 గ్రూప్ 2 సర్వీసుల పోస్టుల భర్తీకి ఈనెల 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు టీజీపీఎస్సీ పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 1,368 కేంద్రాలను సిద్ధం చేసింది. ఈ పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబరు 29న ప్రకటన జారీ చేయగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షల నిర్వహణకు గతంలో పలుమార్లు ఏర్పాట్లు చేసినా వివిధ సాంకేతిక కారణాలతో వాయిదా పడ్డాయి. ఒక్కో పేపర్‌కు 150 మార్కుల చొప్పున మొత్తం నాలుగు పేపర్లకు 600 మార్కులకు జరుగుతుంది. పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటాయి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు గేట్లు మూసివేస్తామని టీజీపీఎస్సీ ఇప్పటికే స్పష్టం చేసింది. హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వం జారీచేసిన ఫొటో గుర్తింపుకార్డు తీసుకురావాలని తెలిపింది. మంగళసూత్రం, గాజులు

తరువాయి 2లో

## సంవిధాన్.. సంఘ్ కా విధాన్ కాదు

ఆ విషయం ప్రధాని మోదీ అర్థం చేసుకోవడం లేదు
రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు సాగించారు
లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా ధ్వజం
బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించే ధైర్యం ఉందా? 2లో

# వర్సిటీల్లో నియామకాలకు కమిటీ

- అంబేద్కర్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి నేతృత్వం
- సభ్యులుగా ఓయూ, ఎంజీయూ వైస్ చాన్స్‌లర్లు
- బోధనా సిబ్బంది నియామకంపై సిఫారసులు చేయనున్న కమిటీ
- సీఏఎస్, ప్రమోషన్లు తదితర అంశాలపైనా అధ్యయనం



హైదరాబాద్: రాష్ట్ర పరిధిలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో బోధన సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు అనుసరించాల్సిన విధివిధానాలు సిఫారసు చేసేందుకు ఉన్నత విద్యామండలి నేతృత్వంలో కమిటీ ఏర్పాటయ్యింది. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. ఉస్మానియా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సభ్యులుగా ఉంటారు. మరో ఇద్దరు సభ్యులను ఈ కమిటీ

తరువాయి 2లో

# హైదరాబాద్‌లోనే ఎక్కువ..! సూపర్ పవర్!



- ఫీడర్లకు సెన్సార్లు.. నిరంతర మానిటరింగ్
- సిటీలో 30, శివారులో 40 శాతం డిమాండ్

'మీర్‌ఖాన్‌పేట కేంద్రంగా ఏర్పాటు చేయదలిచిన ఫ్యూచర్/ఫోర్త్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఫార్మా, ఐటీ అనుబంధ సంస్థలు అనేకం ఇక్కడికి రాబోతున్నాయి. ఇక్కడ నెలకొల్పే పరిశ్రమలకు నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని నిర్ణయించాం. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయబోతున్నాం. లైన్లను విస్తరించడంతో పాటు డిమాండ్ తట్టుకునే విధంగా కొత్త సబ్‌స్టేషన్లు, అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయబోతున్నాం. రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం' అని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ చెప్పారు. శుక్రవారం 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే.. ఏటా 30 నుంచి 40 శాతం గ్రోత్.. సాధారణంగా ప్రతి ఏటా విద్యుత్ గ్రోత్ రేటు ఏడు శాతం

తరువాయి 2లో

# హైదరాబాద్‌లోనే ఎక్కువ..!

- ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులు
- ఆ తర్వాత మేడ్చల్ జిల్లాలో..



సిటీబ్యూరో: సొంత స్థలాలున్నవారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం సంబంధిత అధికారులు ఆ పనుల్లో పడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలోకొచ్చే జిల్లాలు నాలుగున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కూడా ఉంది. ఈ కార్యక్రమం తొలిదశలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఏ జిల్లా పరిధిలో ఎందరున్నారో ప్రజాపాలన కార్యక్రమాల్లో అందిన దరఖాస్తుల్ని లెక్కలు తీశారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారు హైదరాబాద్ జిల్లాలోనే ఎక్కువగా ఉన్నారు. ఈ జిల్లా పరిధిలోనే జీహెచ్ఎంసీ వార్డులు కూడా ఎక్కువగా ఉండటం ఇందుకు ఒక కారణంగా అధికారులు భావిస్తున్నారు. తర్వాత మేడ్చల్ జిల్లాలోని వారు ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.

తరువాయి 2లో



## 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- ఉభయ సభల్లో అధికార,విపక్షాల మధ్య రగడ
- జార్జి సోరోస్-కాంగ్రెస్ బంధంపై చర్చించాలని బీజేపీ పట్టు
- రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌పై నోటీసు ఇవ్వడంపై ఆగ్రహం
- అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్

2లో



## ప్రపంచ సంపన్నుల్లో అంబానీ కుటుంబం

- రూ.8.44 లక్షల కోట్లతో ఎనిమిదో స్థానం
- షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికీ చోటు: బ్లూమ్‌బర్గ్

న్యూయార్క్: ప్రపంచ కుబేర కుటుంబాల సంపద ఏటికేటికీ పెరిగిపోతోంది. అమెరికా రిటైల్ దిగ్గజం 'వాల్‌మార్ట్' వ్యవస్థాపకులు వాల్టన్ కుటుంబం ఈ విషయంలో 43,240 కోట్ల డాలర్ల (సుమారు రూ.36.65 లక్షల కోట్లు) సంపదతో ప్రపంచంలోనే అత్యంత సంపన్న కుటుంబంగా నిలిచింది. ఇది ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన టెస్లా అధినేత

తరువాయి 2లో

## రెండు వేదికలు.. 347 స్టాల్స్..

- నగరంలో 37వ జాతీయ పుస్తక ప్రదర్శన
- డిసెంబరు 19 నుంచి 29 వరకూ

కవాడిగూడ : నగరంలో 37వ జాతీయ పుస్తక ప్రదర్శనను డిసెంబరు 19 నుంచి 29 వరకూ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి ఆర్ వాసు వెల్లడించారు. ఈ సందర్భంగా సాక్షితో పలు విషయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుక్‌ఫేయిర్ ప్రారం□ోత్సవానికి ఎవరు వస్తున్నారు..? అని ప్రశ్నించగా.. 37వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభానికి తెలంగాణ సీఎం

తరువాయి 2లో



## జస్టిస్ చంద్రచూడ్‌పై మొయిత్రా విమర్శలు

- లోక్‌సభలో తీవ్ర కలకలం
- జడ్జి మృతి ప్రస్తావనపై రగడ చర్యలు తప్పవన్న రిజిజు

2లో



# హైదరాబాద్‌లోనే ఎక్కువ..! సూపర్ పవర్!

(మొదటిపేజీ తరువాయి)

నమోదవుతుంది. కానీ ఈసారి డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. రూరల్ ఏరియాలో గ్రోత్‌రేట్ ఏడు శాతం ఉంటే, నగరంలో 30 శాతం, నగర శివారు మున్సిపాలిటీల్లో 40 శాతం ఉన్నట్లు గుర్తించాం. భవిష్యత్‌ను డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించాం. ఆ మేరకు 2027లో రావాల్సిన కొత్త సబ్ స్టేషన్లను 2025లోనే తీసుకురాబోతున్నాం.

డిస్కం పరిధిలో మొత్తం 164 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు టెండర్లు పిలిచాం. వీటిలో ఒక్క గ్రేటర్ జిల్లాల్లోనే 88 సబ్‌స్టేషన్లు రాబోతున్నాయి. బంజారాహిల్స్ సర్కిల్‌లో 5, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్‌లో 9, హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లో 9, సికింద్రాబాద్ సర్కిల్లో 13, రాజేంద్రనగర్ సర్కిల్లో 13 చొప్పున, సైబర్‌సిటీ సర్కిల్‌లో 6, సరూర్‌నగర్ సర్కిల్ 5, వికారాబాద్‌లో 10, మేడ్చల్‌లో 18 చొప్పున కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నాం.

**ఫీడర్లకు సెన్సార్లు...**

నగరంలోని అన్ని సబ్‌స్టేషన్లకు మల్టిపుల్ ఇన్ కమింగ్, అవుట్‌గోయింగ్ లైన్లు ఏర్పాటు చేయబోతున్నాం. ఔటర్ చుట్టూ విద్యుత్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. 400 కేవీ సబ్‌స్టేషన్లు అనుసంధానిస్తున్నాం. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం జీహెచ్ఎంసీ సహా అన్ని ప్రధాన ప్రాంతాల్లోని సబ్‌స్టేషన్ల ఫీడర్లకు సెన్సార్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తి కరెంట్ సరఫరా నిలిచిపోతే.. వెంటనే ఆ సమాచారం సంబంధిత అధికారులకు చేరే విధంగా సెంట్రలైజ్డ్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. విద్యుత్ అంబులెన్స్‌లను కూడా వీటికి అనుసంధానిస్తున్నాం. ఇప్పటికే టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. మరో మూడు మాసాల్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. కనురెప్ప పాటు కూడా కరెంట్ పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు పీటీఆర్‌ల సామర్థ్యం కూడా పెంచాం. దెబ్బతిన్న డీటీఆర్‌లను మార్చుతున్నాం. సెక్షన్లవారీగా ఎల్సీలు తీసుకుని, లైన్ల పునరుద్ధరణ పనులు చేపుతున్నాం.

**మణికొండలోనే అత్యధికం..**

మణికొండ, అయ్యప్ప సొసైటీల్లో అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ నమోదవుతోంది. ఇక్కడ ఉన్న భవనాలపై స్పష్టత లేకపోవడంతో డిమాండ్‌పై స్పష్టత కొరవడింది. దీంతో విద్యుత్ వినియోగం ఊహకందడం లేదు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న సర్కిళ్ల పరిధిలో అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయబోతున్నాం. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు సహా దెబ్బతిన్న డీటీఆర్‌ల స్థానంలో కొత్తవి అమర్చడం వంటి వాటిని గుర్తించి, పునరుద్ధరించడం తదితర పనులు చేపట్టాం. అలాగే.. రాజేంద్రనగర్‌లో 160, సైబర్ సిటీలో 151, మేడ్చల్‌లో 160, హబ్సిగూడలో 857, బంజారాహిల్స్‌లో 89, సికింద్రాబాద్‌లో 148, హైదరాబాద్ సెంట్రల్‌లో 250, హైదరాబాద్ సౌత్‌లో 90, సరూర్‌నగర్‌లో 12, సంగారెడ్డిలో 563 అదనపు డీటీఆర్‌లు ఏర్పాటు చేయబోతున్నాం. ప్రమాదాల నివారణ సహా ట్రాఫిక్ రద్దీ నియంత్రణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ తొలగింపునకు జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాం.

# రెండు వేదికలు.. 347 స్టాల్స్..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లు హాజరవుతారని, పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తారని వాసు తెలిపారు. మొత్తం ఎన్ని స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు..? అనేదానికి ఈ పుస్తక ప్రదర్శనలో మొత్తం 347 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. అందులో తెలుగు 171, ఇంగ్లి, ఇతర భాషలు 135, స్టేషనరీ 10, ప్రభుత్వ స్టాల్స్ 14 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఓపెనింగ్స్‌కి రెండు వేదికలు..**

అయితే గతంలో సాంస్కృతిక కార్యక్రమాలకు, బుక్‌రిలీజ్ ఫంక్షన్‌లకు ఒకే వేధిక ఉండేదని, ఈ సంవత్సరం ఒకటి బోయి విజయభారతి పేరుతో, మరొకటి తోపుడు బండి సాదిక్ పేరుతో మొత్తం రెండు వేదికలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాగా ఈ సారి బుక్‌ఫెయిర్ ప్రాంగణానికి దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య పేరుతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా..**

ప్రతిరోజూ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, రెండు వేదికలపైనా పలువురు కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని వివరించారు. దీంతో పాటు స్టాల్స్ నిర్వాహకుల ఇబ్బంది లేకుండా పలు చర్యలు తీసుకుంటున్నామని, ఇందు కోసం హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు 15 మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పడిందని, మొత్తం 7 టీములుగా ఏర్పడి, గత రెండు నెలలుగా స్టాల్స్ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా, ఏ విధంగా సహాయపడాలో ప్లాన్ వేసుకున్నామని తెలిపారు.

**మెరుగ్గా.. ఫుడ్ స్టాల్స్..**

గతంలో కంటే ఈ సారి కాస్త మెరుగ్గా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ప్రత్యేకమైన వంటకాలకు సంబందించిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. అందులో ఇరానీ చాయ్, హైదరాబాద్ బిర్యానీ, కబాబ్స్, తెలంగాణ పిండివంటలు, చాట్ ఐటమ్స్ వంటివి ఈ సారి ఆహార ప్రియులకు రుచికరమైన విందును అందించనున్నాయి.

**పారిశుధ్యానికీ ప్రాధాన్యం..**

పుస్తక ప్రియులకు గతంలో నిర్వహించిన బుక్ ఫెయిర్‌లో టాయిలెట్లకు కొంతమేర ఇబ్బందులు కలిగిన మాట వాస్తవమే. ఈ సారి వాటిని అధిగమించడానికి మొబైల్ టాయిలెట్స్‌తోపాటు ప్రత్యేక టాయిలెట్స్‌నూ ఏర్పాటు చేశాం. అయితే టైమింగ్స్ విషయంలోనూ కొద్దిగా మార్పులు చేశాం.. గతంలో మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ ఉండేది. ప్రస్తుతం సాహితీ అభిమానుల విజ్ఞప్తి మేరకు మధ్యాహ్నం 12గంటల నుంచి రాత్రి 10గంటల వరకూ బుక్‌ఫెయిర్ అందుబాటులో ఉంటుంది.

# జస్టిస్ చంద్రచూడ్‌పై మొయిత్రా విమర్శలు

(మొదటిపేజీ తరువాయి)

- **లోక్‌సభలో తీవ్ర కలకలం**
- **జడ్జి మృతి ప్రస్తావనపై రగడ చర్యలు తప్పవన్న రిజిజు**

న్యూఢిల్లీ: భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌ను లక్ష్యంగా చేసుకుని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా శుక్రవారం లోక్‌సభలో చేసిన విమర్శలు తీవ్ర కలకలం రేపాయి. అంతేగాక విమర్శించే గొంతుకలన్నింటినీ నొక్కేయడమే లక్ష్యంగా దేశంలో సర్వ వ్యవస్థలనూ మోదీ సర్కారు చెరబడుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసే క్రమంలో ప్రత్యేక కోర్టు జడ్జి బి.హెచ్.లోయా మృతి అంశాన్ని ఆమె ప్రస్తావించడంతో సభలో దుమారం రేగింది. లోయాది అత్యంత అకాల మరణమన్న మొయిత్రా వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. ''అత్యంత తీవ్ర ఆరోపణలివి. దీనిపై కచ్చితంగా తగిన రీతిలో పార్లమెంటరీ చర్యలుంటాయి. మొయిత్రా తప్పించుకోలేరు'' అన్నారు. మొయిత్రా ప్రసంగ రికార్డులను స్పీకర్ ఓం బిర్లా పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. ఆమెపై మరోసారి అనర్హత వేటు తప్పదంటున్నారు. నోటుకు ప్రశ్నల ఆరోపణలపై గత లోక్‌సభలో మొయిత్రా సభ్యత్వం రద్దవడం తెలిసిందే. లోయా 2014లో రాజకీయంగా సొహ్రాబుద్దీన్ షేక్ హత్య కేసును విచారిస్తుండగా వివాదాస్పద రీతిలో మృతి చెందారు. దాని వెనక బీజేపీ హస్తముందనేలా విపక్షాలు ఆరోపించాయి. ఆయనది సహజ మరణమేనని సుప్రీంకోర్టు నిర్ధారించింది.

**సీజేఐలపై తీవ్ర వ్యాఖ్యలు**

రాజ్యాంగాన్ని హత్య చేసేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందంటూ మొయిత్రా తన ప్రసంగంలో విరుచుకుపడ్డారు. మోదీ సర్కారు చేతిలో వెయ్యి కత్తి పోట్లతో రాజ్యాంగం నిలువెల్లా రక్తమోడుతోందన్నారు. ఈడీ, సీబీఐ వంటివాటిని చివరికి వసూళ్ల సంస్థలుగా, ఈసీ వంటివాటిని జేబు సంస్థలుగా మార్చుకుందని ఆక్షేపించారు. ఆ క్రమంలో జస్టిస్ చంద్రచూడ్ పేరు ప్రస్తావించకుండానే ఆయనపై తీవ్ర విమర్శలు చేశారు.

''న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానాల్లో కొందరు దేశ అత్యున్నత న్యాయస్థానాల సమగ్రతను, స్వతంత్ర ప్రతిపత్తిని పణంగా పెట్టేందుకు ప్రయత్నించారు! తాజా మాజీ సీజేఐ హయాంలో కొందరికే బెయిళ్లు మంజూరయ్యాయి. ఒక వర్గం వారికి మొండిచెయ్యి చూపారు. వారికి ఆయన అక్షరమాలలో స్థానమే లేకుండా పోయింది. ఆ మాజీ సీజేఐ ప్రవర్తన చివరికి సుప్రీంకోర్టు రాజకీయ ప్రతిపక్షంలా వ్యవహరించరాదనే వ్యాఖ్యలకూ కారణమైంది.

విపక్ష పాత్ర పోషించేందుకు మేమున్నాం. అందుకు సుప్రీంకోర్టు అవసరమేమీ లేదు'' అన్నారు. జస్టిస్ చంద్రచూడ్ తన నివాసంలో గణేశ్ చతుర్థి వేడుకలకు ప్రధాని మోదీని ఆహ్వానించడాన్ని మొయిత్రా తీవ్రంగా తప్పుబట్టారు. మోదీని దేవునితో పోలుస్తూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ''న్యాయమూర్తులు తీర్పులు రాసేందుకు తర్కం, చట్టం, రాజ్యాంగానికి బదులు ఇలా దేవునితో ప్రైవేట్ సంభాషణలపై ఆధారపడే పరిస్థితిని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నడూ ఊహించి కూడా ఉండరు.

మాజీ, ప్రస్తుత సీజేఐలందరికీ నాదో సలహా. ఇలా దేవుడి నుంచి సూచనలు అందుకోవడం మానేయండి. వ్యక్తిగత వేడుకలకు రాజకీయ పెద్దలను అతిథులుగా పిలిచి వాటిని టీవీ సర్కస్‌లుగా మార్చకండి. మీ ఏకైక అతిథి రాజ్యాంగమే. అది మాత్రమే మీ ఇంట్లో కొలువుదీరే దేవుడు కావాలి. మీరు మిగల్చబోయే వ్యక్తిగత వారసత్వం గురించి ఆందోళన పడటం ఆపేయండి. ఎందుకంటే అలా వ్యక్తిగత గుర్తింపు కోరుకునే వాళ్లు ఎలాంటి వారసత్వమూ మిగల్చలేరు. మౌలిక హక్కులను పరిరక్షించేవారు మాత్రమే గుర్తుండిపోతారు'' అన్నారు.

# 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం



రాష్ట్రంలో 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదన విద్యుత్ అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) రూపొందించిన 2025 సంవత్సర విద్యుత్ పొదుపు క్యాలెండర్ను శుక్రవారం నాడాయన ప్రగతిభవన్లో ఆవిష్కరించారు. 2030 నాటికి 20 గిగావాట్లు, 2035 నాటికి 40 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్థాపనే తమ లక్ష్యమని వివరించారు. విద్యుత్ పొదుపు కోసం అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా టీజీరెడ్కో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆ సంస్థ వైస్చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వావిల్ల అనీల డిప్యూటీ సీఎంకు వివరించారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎనర్జీ కన్సర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) అమల్లో భాగంగా 879 కమర్షియల్ భవనాలను మార్పులు చేయడం ద్వారా 392.21 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా చేసినట్టు తెలిపారు. కూల్ రూఫ్ పాలసీ అమలు చేస్తున్నామనీ, విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై అవగాహనా తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంస్థల్లో 57,483 పాత విద్యుత్ పరికరాలను మార్చి, ఎల్ఈడీ లైట్లను అమర్చడం ద్వారా 2.87 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా సంస్థకు వచ్చిన పలు పురస్కారాలను మంత్రికి ఆమె వివరించారు. కార్యక్రమంలో టీజీ రెడ్కో జనరల్ మేనేజర్ జీఎస్వీ ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రేపటి నుంచి గ్రూప్2 పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ధరించవచ్చని, అభ్యర్థులు చెప్పులు వేసుకుని రావాలని సూచించింది. అభ్యర్థులందరూ బయోమెట్రిక్ తప్పనిసరి వేయాలని లేదంటే ఓఎంఆర్ పత్రాలు మూల్యాంకనం చేయబోమని తెలిపింది.

## హైదరాబాద్‌లోనే ఎక్కువ..!

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గానికి 3,500 ఇళ్ల వంతున జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెరసి 84 వేల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కింద ఆర్థికసాయం అందనుంది.

**సర్వేయర్లకు సహకారం..**

దరఖాస్తుదారులను క్షేత్రస్థాయిలో గుర్తించి 'ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్'లో వివరాలు నమోదు చేసేందుకు సర్వేయర్లుగా జీహెచ్ఎంసీ సిబ్బందితోపాటు ఆయా జిల్లాల సిబ్బంది పని చేయనున్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల చిరునామాను గుర్తించేందుకు జిల్లాల సిబ్బందికి, కంటోన్మెంట్ సిబ్బందికీ జీహెచ్ఎంసీ సర్కిళ్లలో పనిచే స్తున్న యూసీడీ, ఎంటమాలజీ విభాగాల సిబ్బందితోపాటు రికార్డు అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లు,తదితరులు సహకరించనున్నారు. మొబైల్ యాప్‌లో వివరాల నమోదు, అప్‌డేషన్‌ల కోసం జీహెచ్ఎంసీ జోనల్లస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## వర్సిటీల్లో నియామకాలకు కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయిస్తుంది. నియామకాలకు సంబంధించిన సూచనలతో పాటు, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్), ప్రమోషన్లకు సంబంధించిన అంశాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను సైతం ఈ కమిటీ పరిశీలించి అవసరమైన సూచనలు చేస్తుంది. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విశ్వవిద్యాలయాల వీసీల సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

**అన్నీ పరిశీలించాకే..**

యూనివర్సిటీల్లో దాదాపు 3 వేల బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా గతంలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా అన్ని వర్సిటీల్లో నియామకాలు చేపట్టేందుకు వీలుగా కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే దీని స్థానంలో కాలేజ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాలన్నీ కమిటీ అధ్యయనం చేసిన తర్వాత నియామకాలు చేపట్టాల్సి ఉంటుందని ఉన్నత విద్యా మండలికి విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. వీసీల సమావేశం వివరాలను మండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి మీడియాకు వివరించారు.

**సిలబస్ మార్పుపై కసరత్తు పూర్తి**

కొన్ని నెలలుగా ఉన్నత విద్యా మండలి చేపట్టిన పలు కార్యక్రమాలను వీసీలకు బాలకిష్టారెడ్డి వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా సిలబస్‌లో గణనీయ మార్పు తెస్తున్నామని, ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తయిందని తెలిపారు. మార్కెట్ డిమాండ్, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ ఉండబోతుందని వివరించారు.

**న్యూస్ లెటర్ విడుదల**

మండలి నేతృత్వంలో రూపొందిస్తున్న న్యూస్ లెటర్‌ను విద్యాశాఖ కార్యదర్శి శ్రీధర్ ఈ సందర్భంగా విడుదల చేశారు. మండలి నేతృత్వంలో రాష్ట్ర ఉన్నత విద్యా సంస్థల్లో పురోగతిని ఇందులో వివరించారు. సమావేశంలో ఘంటా చక్రపాణితో పాటు పలు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

## ప్రపంచ సంపన్నుల్లో అంబానీ కుటుంబం

(మొదటిపేజీ తరువాయి)

ఎలాన్ మస్క్ వ్యక్తిగత సంపద (44,700 కోట్ల డాలర్లు) కంటే కొద్దిగా తక్కువ. పశ్చిమాసియాలోని రాజ కుటుంబాల అందరి సంపదలతో పోలిస్తే మాత్రం వాల్టన్ కుటుంబ ఆస్తులే ఎక్కువ. దీనికి సంబంధించి బ్లూమ్‌బర్గ్ వార్తా సంస్థ తాజాగా 'ప్రపంచ సంపన్న కుటుంబాలు, 2024' పేరుతో ఒక జాబితా విడుదల చేసింది. అంబానీలకూ చోటు: ఈ జాబితాలో మన దేశానికి చెందిన రెండు కుటుంబాలకు చోటు దక్కింది. అంబానీ కుటుంబం 9,960 కోట్ల డాలర్ల (సుమారు రూ.8.44 లక్షల కోట్లు) సంపదతో ఎనిమిదో స్థానం సంపాదించింది. ఆ తర్వాత 4,140 కోట్ల డాలర్ల (సుమారు రూ.3.5 లక్షల కోట్లు) సంపదతో షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌నకు చెందిన మిస్త్రీ కుటుంబం 23వ స్థానంలో నిలిచింది.

## సంవిధాన్.. సంఘ్ కా విధాన్ కాదు

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం అంటే సంఘ్ విధానం కాదన్న సంగతి ప్రధాని నరేంద్ర మోదీ అర్థం చేసుకోవడం లేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ వాద్రా అన్నారు. భారత్ కా సంవిధాన్ సంఘ్ కా విధాన్ కాదని తేల్చిచెప్పారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆమె శుక్రవారం లోక్‌సభలో 32 నిమిషాలపాటు హిందీ భాషలో మాట్లాడారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. బీజేపీపై విరుచుకుపడ్డారు. న్యాయం, ఐక్యత, భావప్రకటనా స్వేచ్ఛకు రాజ్యాంగం ఒక రక్షణ కవచమని ఉద్ఘాటించారు. అలాంటి మహోన్నత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రియాంక ఇంకా ఏం మాట్లాడారంటే...

**నెహ్రూ పాత్రను ఎవరూ చెరిపేయలేరు**

''ఆర్థిక న్యాయానికి, రైతులకు, పేదలకు భూములు పంపిణీకి చేయడానికి మన రాజ్యాంగమే పునాది వేసింది. బీజేపీ నేతలు తరచుగా జవహర్‌లాల్ నెహ్రూను వేలెత్తి చూపుతున్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి నెహ్రూపై నిందలు వేస్తున్నారు. దేశం కోసం మీరేం చేస్తున్నారో చెప్పకుండా నెహ్రూను విమర్శిస్తే లాభం లేదు. గతంలో అది జరిగింది, ఇది జరిగింది అని బీజేపీ సభ్యుల విమర్శలు చేస్తున్నారు. రాజకీయ న్యాయం గురించి మాట్లాడుతున్నారు. డబ్బు బలంతో ప్రభుత్వాలను పడగొట్టింది మీరు కాదా? మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లో రాజ్యాంగం అమలు కాలేదు. బీజేపీకి నిజంగా ధైర్యం ఉంటే బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలి. అప్పుడు అసలు నిజం ఏమిటో బయటపడుతుంది.

**మోదీకి ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేదు**

గతంలో రాజులు మారువేషాల్లో ప్రజల్లోకి వెళ్లేవారని చదువుకున్నాం. తమ పనితీరు గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో రాజులు స్వయంగా తెలుసుకొనేవారట. తమపై ప్రజల ఆరోపణలు ఏమిటో గ్రహించేవారట. ఇప్పటి రాజు (నరేంద్ర మోదీ) వేషాలు మార్చేయడంలో ఆరితేరిపోయారు. కానీ, ప్రజల్లో వెళ్లే ధైర్యం గానీ, ఆరోపణలు వినే ధైర్యం గానీ ఆయనకు లేదు. మన ప్రధానమంత్రి రాజ్యాంగం ఎదుట తలవంచి నమస్కరించారు. రాజ్యాంగానికి నుదురు తాకించారు.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు

*** జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త అన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రమోషన్ కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్చల్మల్కాజ్గిరి జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ్ స్వామి, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి మంజుల రాజేశ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పౌరుల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరచడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ , హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ యొక్క నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రైవేట్ వైద్య కేంద్రాల సందర్శనపై దృష్టి పెట్టారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జావీద్ ఎల్, ఎంట్రో ల్యాబ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ ఐ. సూర్యవర్ణ, ఎన్. కావ్య, ఐ. ప్రశాంత్ , కె. అఖిల, ప్రదీప్ నాయక్, కె. బాలకృష్ణ చార్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించేంతవరకు ఉద్యమిస్తాం


*** వడ్డెబోయిన శ్రీధర్**



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించేంతవరకు ఉద్యమిస్తామని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మను విస్మరిస్తే ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్తాం అని అన్నారు. ఆనాటి వెట్టిచాకిరి బారి నుండి విముక్తి కల్పించిన తెలంగాణా వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణా తల్లిగా ప్రభుత్వం ప్రకటించకుండా ఒక రూపాన్ని తయారు చేసి ఆ రూపంలో ఐలమ్మ స్ఫూర్తి కనిపిస్తుందని అనడం యావత్ తెలంగాణా ఆత్మగౌరవాన్ని దెబ్బతిసే విధంగా ఇప్పటి వరకు పాలకులు,ప్రభుత్వాలు అవమాన పరిచాయన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో పదవులు పొందిన నాయకులు రాజకీయాల కోసం, జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు.ఇప్పటికైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక సంఘల సోదరులు మేల్కొని ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రభుత్వం ప్రకటించేంత వరకు అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఆమె చిత్రపటాలు విగ్రహాలు ఏర్పాటు చేసి ఐలమ్మ చరిత్రను ప్రపంచానికి భవిష్యత్ తరాలకు ఆమె స్ఫూర్తినీ తెలయచేసే విధంగా మరో ఉద్యమాన్నికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# గూడు లేని వారికి నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లు

**- కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గూడు లేని నిరుపేదలకు నీడ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు సర్వే చేపడుతున్నారని ఆయన తెలిపారు. ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1680 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇండ్ల మంజూరు కోసం అధికారులు శుక్రవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. అధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, నాయకులు సైతం దరఖాస్తులు చేసుకున్న వారి వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించారు. అనంతరం అధికారులు ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. ఇచ్చిన హామీలనే కాకుండా మరిన్ని కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు అధికారులు చేపట్టే సర్వేకు సహకరించి, సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, తాళ్ల విజయ్ కుమార్, రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, మిడిదొడ్డి భాను, గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ తదితరులున్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా

# గ్రంధాలయ చైర్మన్ గా ఎం డీ అవేస్ రెహమాన్ చీస్తి



యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ఎం డీ అవేస్ రెహమాన్ చీస్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో గ్రంధాలయం లో ఆయన చార్జి తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పొత్నక్ ప్రమోద్ కుమార్,ఒబిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండే శ్రీకాంత్,బీబీనగర్ తాజా మాజీ జెడ్పిటిసి గోలి పింగల్ రెడ్డి,భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్,పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,శ్యామ్ గౌడ్,స్టేట్ సెక్రటరీ పావని,కౌన్సిలర్లు వెంకట్ నాయక్, జగన్ మోహన్,ఉప్పు నూతల వెంకటేష్ యాదవ్,పెంట ప్రవీణ్ కుమార్,సిరికొండ శివ,జాగిటి వినోద్,బట్టు రామచంద్రయ్య, పొత్నక్ ప్రమోద్ కుమార్,బద్దం వాసుదేవ రెడ్డి,రఘు బాబు,మర్రికుక్కల శ్రీనివాస్,జిల్లా సెక్రటరీలు లక్ష్మి నీరజ. బ్లాక్ అధ్యక్షురాలు స్వరూప,మండల పార్టీ అధ్యక్షురాలు పి రజిత, బోనగిరి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు నల్ల లహరి,పట్టణ అధ్యక్షురాలు స్వాతి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు కౌన్సిలర్లు జిల్లా నాయకులు మండల నాయకులు యువజన నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- విలేకరుల సమావేశంలో ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అక్రమ దందాలు, అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు లేక 100కు సమాచారం అందించాలని, అలాంటి వాటిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా, నెంబర్ మార్ఫింగ్ చేసి పలువురు నేరాలకు పాల్పడే అవకాశాలున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నిరంతరం వాహనాలపై తనిఖీలు నిర్వహించి వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకున్నా, నెంబర్ మార్ఫింగ్ చేసి, నెంబర్ ప్లేట్ సరిగ్గా కనిపించకుండా అడ్డుఉండేలా ఏర్పాటు చేసిన అలాంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవ్వరూ కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఇక వేళ మైనర్లకు వాహనాలు ఇచ్చిన క్రమంలో వారు పోలీసులకు పట్టుబడితే వాహన యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ , వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే జరిమానాలు తప్పవని, ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ఆకతాయిలపై నిఘా పెట్టినట్లు, ఎవరైనా మహిళలను వేధింపులకు గురి చేస్తే ఆకతాయిల భరతం పడుతామని హెచ్చరించారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు ప్రత్యేక్షంగా గానీ పరోక్షంగా గానీ గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా పెట్టిన్నట్లు, గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు గంజాయి కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించి, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గంజాయి తయారు చేసిన, విక్రయించిన, వినియోగించిన చర్యలు తప్పవని, గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పెరుగుతున్న సాంకేతికతతో రోజు రోజుకు నేరాలు కొత్త పుంతలు తొక్కుతుందని, సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా రోజుకో కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రతి నిత్యం జరిగే మోసాలపై అవగాహన పెంచుకొని, వాటిని భారీన పడకుండా ఉండాలని సూచించారు.

# ఉత్తమ రైతు అవార్డు పొందిన వీరవెల్లి వాసి

*** కంచి మల్లయ్య**




భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం, నాగర్ కర్నూల్ లో జరుగుతున్న విశ్వవిద్యాలయ వజ్రోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ఏకైక ఉత్తమ రైతుగా ఎంపికైన యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి గ్రామ రైతు, కంచి మల్లయ్య తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ జి.చెన్నా రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా, రైతు కంచి మల్లయ్య తనకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికను నిరంతరం అందజేస్తూ, ప్రోత్సహిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఘన స్వాగతం



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ,ఐటీడీఏ పీఓ రాహుల్, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తో సీఈవో జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఓటర్లు,పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# 16 తేదీన సీఎం కప్ జిల్లా రెజ్లింగ్ జట్టు ఎంపిక పోటీలు

*** రెజ్లింగ్ కార్యదర్శి పి.కాశీ హుస్సేన్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సీఎం కప్ క్రీడా పోటీల లో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా క్రీడాధికారి ఎం. ఎం.పరంధామ రెడ్డి పర్యవేక్షణలో ఈనెల 16వ తేదీన కొత్తగూడెంలోని ప్రగతి మైదానం లో అండర్ 17 అండర్ 20 బాలుర రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా అమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు అండర్ 17 బాలు రవిభాగానికి,4145,48,51,55,60 కేజీలు కేటగిరి గాను, అండర్ 20 బాలుర విభాగంలో5057,61,65,70,74 కేజీల కేటగిరిగా పోటీలు నిర్వహించబడును కావున క్రీడాకారులు అందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని 16వ తేదీ నాడు ఉదయం 8 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతి మైదానం నందు రిపోర్ట్ చేయవలసినదిగా కాశీ హుస్సేన్ తెలియజేశారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిజిల్లా జట్టుకి ఎంపికైన క్రీడాకారులు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ పోటీలలో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# అనాధ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిభిరం




యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాయగిరిలోని సహృదయ అనాధ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వయోవృద్ధులకు డా.చల్లా జయశ్రీ వైద్య సేవలు అందించారు. మరియు రెడ్ క్రాస్ సంస్థ ఉచిత మందులను పంపిణి చేసారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆశ్రమాలద్వారా అనాధలకు, వయో వృద్ధులకు సేవలు చేయటం గొప్ప మానవత అని, ఆశ్రమాలు నడిపించుటలో వయో వృద్ధుల సంక్షేమ చట్టం నియమావళి, నిబంధనలు ఉంటాయాని అట్టి నిబంధనలు పాటించటం కూడా విధి అని తెలిపారు, ఆశ్రమం నిర్వహణకు ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలను నిర్వాహకులకు తెలియచేసారు. ఇందుమూలంగా రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్ మాట్లాడుతూ వయో వృద్ధుల ఆశ్రమం ఒక దేవాలయం అని అబాగ్యులకు సేవలు చేయటం దైవకార్యం అని తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు డా.జి. లక్ష్మి నరసింహ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ పేదవారికి, నిరాశ్రులకు సేవలు అందించటంలో ముందు ఉంటుందని, ఆశ్రమంలో తరుచు ఇలాంటి వైద్య సేవలు అందించటానికి తమ సంస్థ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ ప్యానల్ న్యాయవాది రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డా.శేక్.హమీద్ పాశ ,సభ్యులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, జంపాల అంజయ్య,ఎస్పీ ఉపేందర్ రావు,ఎస్పీ స్పందన,మచ్చేందర్,శివ ఆశ్రమం నిర్వాహకులు హకీమ్, వయోవృద్ధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వయోవృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు.

# టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలి

* **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం గ్రూప్ 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు



ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధృవీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మోహన్ బాబు ముందస్తు

# బెయిల్ పిటిషన్

- **కుటుంబ వివాద నేపథ్యంలో జర్నలిస్టుపై దాడి**
- **హత్యాయత్నం కేసు నమోదు**



**తెలంగాణ బ్యూరో:** సినీన టుడు మోహన్‌బాబు తెలంగాణ హైకో ర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కుటుంబ వివాదం నేపథ్యంలో జల్‌పల్లిలోని నివాసం వద్దకు వెళ్లి జర్నలిస్ట్‌పై దాడి ఘటనలో ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటి షన్‌లో ఆయన కోరారు.

# అల్లు అర్జున్ అరెస్ట్

## సంధ్య థియేటర్ ఘటనలో నాన్ బెయిలబుల్ కేసు నమోదు

- తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు



**తెలంగాణ బ్యూరో :** పుష్ప 2 సినిమా ప్రీ మియర్స్ రోజు సంధ్య థియేటర్ లో జరిగిన ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమా న్యాన్ని అరెస్ట్ చేయగా ఇప్పుడు సినీనటుడు అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే అనుమతులు లేకుండా అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు వెళ్లాడని పోలీసులు బన్నీపై కేసు నమోదు చేసారు. ఈ కేసులో ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించాడు హీరో అల్లు అర్జున్, సంధ్య థియేటర్ ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటీషన్ దాఖలు చేసారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నిందితుడిగా చేర్చారు పోలీసులు. తనపై నమోదైన కేసులో కొట్టేయాలని పిటీషన్ దాఖలు చేయగా న్యాయస్థానం తీర్పు వెలు వడించలేదు. ఈ లోగానే చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. బన్నీ అరెస్ట్ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా సంచలనం రేగింది.

## ముక్కు మూయందే దాటలేం...

- **ముస్తాబాద్‌లో పడకేసిన పారిశుద్ధ్యం**
- **భరించలేనంత కంపు కొడుతున్న వైనం**
- **హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ఇదే పరిస్థితి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అటుగా వెళ్లినప్పుడు ముక్కు మూయందే దాట లేని పరిస్థితి ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. ముస్తాబాద్ నుంచి పోతుగల్ వెళ్లే ప్రధాన రహదారి కెనాల్ కాలువ సమీపంలో పారిశుద్ధ్యం పడకేసింది. గతంలో ఇక్కడ చెత్త పడేస్తున్నారనే దానిపై పత్రికల్లో వార్తలు ప్రచూరించడంతో గ్రామ పంచాయతీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ చెత్త పడేసి వారి తీరు మాత్రం మారడం లేదు. ఎవరూ లేని సమయంలో అక్కడకి వచ్చిన చెత్తను పడేస్తున్నారు. కోడి, మేకల కలేబరాలు పడేటంతో అక్కడ వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ ప్రధాన మార్గం గుండా నిత్యం వాహనాల ద్వారా ప్రయాణిస్తుంటారు. అంతేగాకుండా ఉదయం వేళ ఈ మార్గం గుండా చాలా మంది మార్నింగ్ వాక్ చేస్తుంటారు. అయితే ఇక్కడ పారిశుద్ధ్యం పూర్తిగా లోపించి దుర్వాసన వెదజల్లడంతో వాహనాదారులు, కాలినడకన వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. ముక్కు మూయందే అటుగా వెళ్లే పరిస్థితి నెలకొంది. చెత్తతో కంపు భరించలేకపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా వీధి కుక్కలు అక్కడ స్వైర విహారం చేయడం, జంతు కలేబరాల కోసం కుక్కలు కొట్లాడుకుంటూ అటుగా వచ్చే వారిపై సైతం దాడులు చేస్తున్నాయి. దీంతో అటుగా వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా అక్కడే చెత్త పడేయటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్కడ చెత్తను తొలగించాలని, ఆ ప్రదేశంలో చెత్త పడేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై జీవో ఎలా ఇస్తారు

- **సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత**
- **జీవో ఇస్తేనే భరతమాత విగ్రహాలు పెట్టుకుంటామా అని ప్రశ్న**
- **అధికార పార్టీది తెలంగాణ వాదం కాదని కాంగ్రెస్ వాదం**
- **దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి విగ్రహాలు జీవో తీసుకునే పెడతామా?**

**తెలంగాణ బ్యూరో :** తెలంగాణ తల్లి ఏర్పాటుపై రేవంత్‌రెడ్డి సర్కారు గెజిట్ ఇవ్వడం దా రుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి విగ్రహాలు పె ట్టుకుంటామని.. జీవో ఇస్తేనే అవి పెడతామా అని ప్ర శ్నించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి విగ్రహాలను బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జీవో ఇచ్చారు. అధికార పార్టీది తెలంగాణ వాదం కాదు.. కాంగ్రెస్ వాదం. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇందిరా గాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర పండగగా గుర్తించాం. దీనికి సంబంధించి జీవో జారీ చేశాం. బతుకమ్మను అవమానించేలా మాట్లా డిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారు? జీవో ఇస్తేనే భరతమాత విగ్రహాలు పెట్టుకుంటామా అని కవిత ప్రశ్నించారు.

## సంగారెడ్డి జిల్లాలో రూ.100 కోట్ల డ్రగ్స్ పట్టివేత?

- మాడిగి అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద తనిఖీ
- లారీని విడిచి పెట్టి పారిపోయిన డ్రైవర్, క్లీనర్

తెలంగాణ బ్యూరో : సంగారెడ్డి జిల్లాలో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. మొగుడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే ముందస్తు సమాచారంతో అధికారులు ఈ సోదాలు చేశారు. డీఆర్ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ బృందాలు ఇందులో పాల్గొన్నాయి. లారీలో తరలిస్తుండగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. వీటిని ఏపీలోని కాకినాడ పోర్టు నుంచి ముంబయి తరలిస్తున్నట్లు గుర్తించారు. లారీని చిరాగ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## ఆటో డ్రైవర్ మరణానికి కారణం నువ్వు కాదా

- **నీ హైడ్రా, బుల్డోజర్లు ఇళ్లు కూల్చుతామని బెదిరించాయి**
- **ఇళ్ల మీద మార్కింగ్ లు వేసి ప్రజలను భయపెడుతున్నారు**
- **ఆటో డ్రైవర్ గుండెపోటుకు కారణం నువ్వే**
- **సీఎం రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**తెలంగాణ బ్యూరో :** మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతల భయంతో ఆటో డ్రైవర్ రవీందర్ హఠాన్మరణం ఘటనపై బీఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చావుకు కారణం నువ్వు.. నీ హైడ్రా బుల్డోజర్లు అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. డీపీఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్‌లు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది నువ్వు కాదా అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే.. రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజర్లే అని మండిపడ్డారు. అమాయకులను బలితీసుకుని.. వారి బతుకులను ఛిద్రం చేసి, వాళ్ల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసిందన్నారు. తన ఇంటిని కూల్చివేస్తారని దిగులు చెందిన ఆటోడ్రై వర్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన రామంతా పూర్‌లో చోటు చేసుకుందన్నారు. బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీకి చెందిన రవీందర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూసీ కూల్చివేతల్లో భాగంగా తమ ఇంటిని కోల్పోతామని కొద్దిరోజులుగా దిగాలుగా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. రోజూ మాదిరి గానే గురువారం నాగోల్ నుంచి ఇంటికి వస్తుండగా గుండెపోటు రావడంతో రవీందర్ మృతిచెందాడు. తన ఇంటిని కూల్చివేస్తారనే ఆవేదనతోనే మరణించి నట్టు కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుండెపోటు తో రవీందర్ మృతి చెందిన విషయం సోషల్ మీడి యాతోపాటు స్థానిక గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది.



## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు ఈడీ నోటీసులు

**తెలంగాణ బ్యూరో :** భూదాన్ భూముల కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ కు చెందిన నాగ ర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, మరో ముగ్గురికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు ఇచ్చింది. మాజీ ఎమ్మెల్యేతో పాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్ద రికి నోటీసులు జారీ చేసింది. డిసెంబర్ 16న విచారణకు హాజరుకావాలని ఈడీ పేర్కొంది.

## అతి తర్వలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు నీటి విడుదల**
- **కాళేశ్వరం నీటిని వాడకుండానే అత్యధిక వరి దిగుబడి సాధించాం**



**తెలంగాణ బ్యూరో:** అతి త్వరలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టుకు రావడం ఆనందంగా ఉందని, దేశ చరిత్రలోనే 100 ఏళ్ల చరిత్ర గల ప్రాజెక్ట్ నిజాంసాగర్ అన్నారు. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్ట్‌లు కూలిపో యాయని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయ కట్టు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చే స్తుందన్నారు. ఈ సంవత్సరం రూ.22,500 కోట్లను ఇరిగేషన్ మీద ఖర్చు చేస్తున్నామన్నారు. జాతీయ నీటి సంఘం ఇచ్చిన ఆదేశాలతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద ఉన్నా మూడు బ్యారేజ్‌లలో నీళ్ళు వినియోగించలేదని అన్నారు. కాళేశ్వరం నీటిని సముద్రంలో వదిలేశామ న్నారు. కాళేశ్వరం నీటిని వాడకుండా అత్యధికంగా వరి దిగుబడిని సాధించామన్నారు. కేబినెట్ మం త్రులంతా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. నాగ మడుగు ఎత్తిపోతల పథకంను పూర్తి చేస్తామని తెలిపారు. లెండి ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నా రు. 10 నెలల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కలిగేలా పరిశ్ర మలను ఏర్పాటు చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు మా మద్దతు ఉంటదని మంత్రి తెలిపారు.

## రాజ్యసభ ఛైర్మన్, ప్రతిపక్ష నేత

# మధ్య మాటల యుద్ధం

- **నేను రైతు బిడ్డను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్**
- **నేను రైతు కూలీ బిడ్డను ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే**






**తెలంగాణ బ్యూరో :** రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్, ప్రతిపక్ష నేత మల్లికా ర్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీ కరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధన్‌కడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎలాంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తా నన్నారు. దీంతో మీరు రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కుమారుడిని అని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్లు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నాని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎలాంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసు అని ధన్‌కడ్ కౌంటర్ ఇచ్చారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం మంత్రులు
- పది సూత్రాలు ఒకే విజన్ పేరిట రిలీజ్
- విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ప్రోగ్రాం
- వెల్దీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా విజన్
- డాక్యుమెంట్ రిలీజ్ సరికొత్త చరిత్రకు నాంది
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

**ఏపీ బ్యూరో:** వెల్దీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్ సాకారమే లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర @ 2047' విజన్ డాక్యుమెంట్ ను ఏపీ సీఎం చంద్రబాబు శుక్ర వారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు పాల్గొన్నారు. 'పది సూత్రాలు.. ఒక విజన్' పేరిట డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. జాతికి, రాష్ట్ర ప్రజలకు ఇది అంకితమని రాసి సంతకం చేశారు. అనంతరం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు సంతకాలు చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047.. రాష్ట్రదశ, దిశను మారుస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాంది అన్నారు. వైసీపీ హయాంలో ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగిందని చెప్పారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించామన్నారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ 1గా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. దేశంలోనే ఏపీ అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ఉన్నాం. నేడు 3 వేల డాలర్ల కంటే తక్కువగా తలసరి ఆదాయం ఉంది. 2047 నాటికి 42 వేల డాలర్లకు తలసరి ఆదాయం



పెరగాలన్నది లక్ష్యం. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది తమ ఆలోచనలు పంచుకున్నారు. సంస్కరణల ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలం.

## రాజ్యాంగ రూపకల్పనలో కొందరిని కావాలనే విస్మరించారు

- లోక్ సభలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- లాలా లజపతిరాయ్, మదన్ మోహన్ మాలవీయలను మరిచిన కాంగ్రెస్ సర్కార్
- మంత్రి వ్యాఖ్యలు వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ సభ్యుల తీవ్ర నిరసన

**నేషనల్ బ్యూరో :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగు పెట్టిన సందర్భంగా పార్లమెంటులో ప్రత్యేక చర్చ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తరపున లోక్‌సభలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ చర్చను ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మంత్రి అన్నారు. 'రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన కొందరి పాత్ర విస్మరణకు గురైంది. స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తి నుంచి ఈ రాజ్యాంగం ఉద్భవించింది'అని మంత్రి వెల్లడించారు. అప్పుడు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఏర్పాటైన కమిటీలో భాగం కాకపోయినా ఈ ప్రక్రియలో కీలకపాత్ర పోషించారంటూ మదన్‌మోహన్ మాలవీయ, లాలా లజ్‌పత్‌రాయ్, భగత్‌సింగ్, వీర్ సావర్కర్ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నించిందని



కాంగ్రెస్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. ఈ ప్రకటనతో దిగువ సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శనివారం వరకు కొనసాగే ఈ చర్చకు ముగింపుగా ప్రధాని మోదీ సమాధానం ఇస్తారు.



## ఎంపీ అవినాశ్ రెడ్డి అరెస్ట్

- రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని నిరసన
- టీడీపీ ప్రభుత్వం దద్దమ్మ రాజకీయాలు చేస్తోంది
- పులివెందుల పోలీస్ స్టేషన్ కు అవినాశ్ రెడ్డి తరలింపు

**ఏపీ బ్యూరో:** కడప ఎంపీ వైసీపీ నాయకుడు అవినాష్‌రెడ్డిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల సెగ్మెంట్ లో పలు మండలాల్లో వైసీపీకి చెందిన రైతులకు నో డ్యూస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులతో పాటు అవినాష్‌రెడ్డి తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే టీడీపీకి చెందిన రైతులు ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముందు జాగ్రత్తగా పోలీసులు అవినాష్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని వేముల పోలీస్‌స్టేషన్‌కు అక్కడి నుంచి పులివెందులకు తరలించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భావించి రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు వచ్చి ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు వేయడానికి వస్తే పరాభవం ఎదురవుతుందనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు ఆడడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు.



## వైసీపీ నాయకుల పోరుబాట

- కలెక్టర్లకు వినతిపత్రాలు
- అనంతపురంలో పోటీగా ఎమ్మెల్యే రాజు ఫ్లెక్సీల ఏర్పాటు
- ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- బందోబస్తు పెంచిన పోలీసులు

**ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఏపీ వ్యాప్తంగా వైసీపీ ఆధ్వర్యంలో కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేత కార్యక్రమం చేపట్టారు. రైతుల సమస్యలు కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్న వైసీపీ రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పెట్టుబడి, గిట్టుబాటు ధర ఉచిత పంటల బీమా రద్దుతో కూటమి ప్రభుత్వం అన్నదాతను దగా చేస్తోందని మండిపడుతున్నారు. అయితే, పలు చోట్ల ఈ కార్యక్రమాలు ఉద్రిక్తతలకు దారి తీశాయి. అనంతపురం నగరంలో రైతులకు అండగా వైసీపీ నిరసన కార్యక్రమం చేపట్టగా.. వైసీపీ నిరసన కార్యక్రమానికి పోటీగా టీడీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కలకలం సృష్టిస్తోంది. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేరుతో వైసీపీ నిరసన కార్యక్రమం ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ఏం చేసింది టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో వివరాలతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఓ వైపు వైసీపీ నిరసన కార్యక్రమం... మరోవైపు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఫ్లెక్సీ కలకలంతో అలర్ట్ అయిన పోలీసులు.. బందోబస్తు ఏర్పాటు చేశారు.. తమ నిరసన కార్యక్రమానికి పోటీగా టీడీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వైసీపీ కార్యకర్తలు..

## భార్య, కొడుకును హత్య చేసిన భర్త

- అనంతరం ఉరేసుకుని సూసైడ్
- బేగంబజార్ లో దారుణం
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**నేషనల్ బ్యూరో :** నగరంలోని బేగం బజార్‌లో భార్య, కుమారుడిని చంపి భర్త సిరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య హేలియాను గొంతు కోసి, కుమారుడ్ హైజాన్‌ను గొంతు నులిమి చంపాడు. అనంతరం సిరాజ్ ఉరేసుకుని చనిపోయాడు. ఘటనను చూసి అతడి పెద్ద కుమారుడు భయంతో పారిపోయాడు. కుటుంబ కలహాలే దీనికి కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సిరాజ్ కుటుంబం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వలస వచ్చినట్లు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. గురువారం రాత్రి సిరాజ్ దంపతుల మధ్య గొడవ జరిగిందని అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు. భార్యపై అనుమానంతో హత్య చేసినట్లు లేఖలో ఉందని చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. బేగంబజార్‌లోని బ్యాంగిల్ స్టోర్‌లో సిరాజ్ పని చేస్తున్నట్లు చెప్పారు.

## బంగ్లాదేశ్ లో పరిస్థితులు ఆందోళనకరం

- మైనార్టీలు, హిందువులపై దాడులు జరుగుతున్నాయ్
- చిన్మయ్ కృష్ణ దాస్ అరెస్టుతో బంగ్లాలో దిగజారిన పరిస్థితి
- పాకిస్థాన్, భారత్ మధ్య చర్చలు జరగాలంటే ఉగ్రవాదం నశించిపోవాలి
- భారత విదేశాంగ మంత్రి జై శంకర్




**నేషనల్ బ్యూరో :** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ అన్నారు. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవాలని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో బంగ్లాలో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగినట్లైంది. షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాలన్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈ మేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు.

## ప్రధాని మోడీ బంగ్లాలో అల్లర్లు ఆపలేరా

- శివసేన (యూబీటీ) అధ్యక్షుడు మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే
- బీజేపీ హిందుత్వ సిద్ధాంతం కేవలం ఓట్ల కోసమే
- బంగ్లాలో హిందువులు అణిచివేతకు గురవుతున్నారు

**నేషనల్ బ్యూరో :** బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్లమెంటుకు తెలియజేయాలని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. ముంబయిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు. 'బంగ్లాదేశ్ లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు ఇస్కాన్ కార్యాలయాలను తగలబెట్టారు. అయినా ప్రధాని మోదీ మౌనంగానే ఉన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని.. బంగ్లాదేశ్‌లో



హింసను మాత్రం ఆపలేరా అని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ తరచుగా విదేశీ పర్యటనలకు వెళ్తుండడం వల్ల ఆయనకు మణిపూర్ అల్లర్లు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస గురించి తెలిసి ఉండకపోవచ్చని అన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో సురక్షితంగా ఉన్నారని.. మరి ఆ దేశంలో కష్టాలు పడుతున్న హిందువుల సంగతి ఏంటి? అని ప్రధానిని ప్రశ్నించారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ


- శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం
- 21 కంపార్టుమెంట్లలో వేచి ఉన్న భక్తులు

**ఏపీ బ్యూరో :** తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 61,178 మంది భక్తులు దర్శించుకోగా 22,464 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.85 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## తమిళనాడు ప్రైవేటు ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

- ఏడుగురి సజీవ దహనం
- మంటల్లో ఇరుక్కుపోయిన రోగులు, సిబ్బంది
- 20 మందికి పైగా గాయాలు

**నేషనల్ బ్యూరో :** తమిళనాడు రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మంటలు చెలరేగడంతో ఏడుగురు సజీవ దహనం అయ్యారు. మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని మరో దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురు రోగులు, సిబ్బంది మంటల్లో ఇరుక్కుపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా, ప్రముఖ ఆర్థోపెడిక్ హస్పటల్ లో అగ్నిప్రమాదం జరిగింది. దిండిగల్ తిరుచ్చి హైవేపై ఉంది ఈ ఆసుపత్రి. గ్రౌండ్ ఫ్లోర్ లోని రిసెప్షన్ ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. చూస్తుండగానే, క్షణాల్లో మంటలు భవనంలోని అన్ని ఫ్లోర్స్ కు పాకిందని పోలీసులు చెప్పుకొచ్చారు. మంటలు చెలరేగడంతో అక్కడ భారీగా



పొగ వ్యాప్తి చెందింది. దీంతో శ్వాస పీల్చుకోలేక రోగులు చాలా ఇబ్బందులు పడ్డారు. అయితే, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అధికార యంత్రాంగం స్పందించి.. 50 అంబులెన్స్ లను రంగంలోకి తీసుకొచ్చింది. ఫైర్ యాక్సిడెంట్ జరిగిన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను సేఫ్ ప్లేస్ లోకి తరలించారు.

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని వ్యాఖ్యలు
- బీజేపీ ఎప్పుడు గతం గురించే మాట్లాడుతోంది
- దేశంలో అన్నిటికీ నెహ్రూనే కారణమా?
- ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలు విస్మరిస్తున్నారు
- పరోక్షంగా అదానీ గురించి ప్రస్తావించిన ఎంపీ ప్రియాంక

**నేషనల్ బ్యూరో:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రసంగించారు. విపక్షాల తరఫున చర్చను ఆమె ప్రారంభించారు. అధికార బీజేపీ, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ (ఆరెఎస్సెస్‌ను ఉద్దేశిస్తూ) బుక్ కాదన్నారు. బీజేపీ ఎప్పుడూ గతం గురించే మాట్లాడుతుందని దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో చెప్పాలని కోరారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వాతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక గాంధీ అన్నారు. అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**రాజ్యాంగాన్ని మార్చేవారేమో..**

ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనదన్నారు. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేద్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు.



ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కుల గణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.





# చలికాలంలో ఈ ఆసనాలు..

## అనేక ఆరోగ్య ప్రయోజనాలు

చలికాలంలో శారీరక శ్రమ తగ్గడం, జీవక్రియలో మార్పులు, చలి వాతావరణం, తక్కువ పగటి వేళల కారణంగా సౌకర్యవంతమైన ఆహారం తీసుకోవడం వంటి వివిధ కారణాల వల్ల శీతాకాలంలో బరువు పెరగడం సాధారణం. చల్లగా ఉన్న సమయంలో మనం కదలకపోవడం వల్ల శరీరం సహజంగా శక్తిని ఆదా చేస్తుంది. అధిక కేలరీలు, వేడిగా ఉండే ఆహారాలను తినాలనే కోరిక పెరుగుతుంది. సూర్యరశ్మి మీ శరీరంలో సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది అతిగా తినడాన్ని ప్రేరేపించే మానసిక మార్పులకు దారితీస్తుంది. చలికాలంలో జీవక్రియను పెంచడం, మానసిక స్థితిని మెరుగుపరచడం, బరువు నిలుపుదలకి దోహదపడే కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను తగ్గించుకోవడానికి యోగా ప్రభావవంతమైన మార్గంగా పనిచేస్తుంది. రెగ్యులర్ యోగాభ్యాసం శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది. కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. మంచి ఆహారపు అలవాట్లకు మద్దతు ఇస్తుంది. చలికాలంలో బరువు పెరగకుండా ఉండేందుకు చేసే యోగాసనాల గురించి తెలుసుకోండి.

### 1. సూర్య నమస్కారం

ఎలా చేయాలి:

ప్రణమాసనం (ప్రార్థన భంగిమ)లో నిటారుగా నిలబడండి.
ఊపిరి పీల్చుకోండి, హస్త ఉత్తనాసనలో చేతులను పైకి లేపండి.
ఊపిరి పీల్చుకోండి, పాదహస్తాసనానికి (చేతి నుండి పాదాల భంగిమ) ముందుకు వంగండి.
అశ్వ సంచలనాసన (ఈక్వెస్ట్రియన్ పోజ్) లోకి తిరిగి అడుగు పెట్టండి.
ఫలకాసనంలోకి (ప్లాంక్ పోజ్) లోకి వెళ్లండి.
అష్టాంగ నమస్కారం(మోకాళ్ళు, ఛాతీ, గడ్డం భంగిమ) లోకి క్రిందికి.
భుజంగాసనం (కోబ్రా పోజ్)లో ఊపిరి పీల్చుకోండి.
అధో ముఖః స్వనాసన (క్రిందికి కుక్క భంగిమ) లోకి ఊపిరి పీల్చుకోండి.
అశ్వ సంచలనాసనానికి తిరిగి వెళ్ళు.
పాదహస్తాసనంలోకి అడుగు ముందుకు వేయండి, ఆపై మీ చేతులను పైకెత్తి ప్రణామాసనానికి తిరిగి రండి.

### 2. నవాసనం

ఎలా చేయాలి:

కాళ్లు చాచి కూర్చోండి.
కొద్దిగా వెనుకకు వంగి, మీ కాళ్ళను 45డిగ్రీల కోణానికి ఎత్తండి.
నేలకి సమాంతరంగా చేతులను ముందుకు చాచండి.
1530 సెకన్లపాటు అలా ఉంచండి.

### 3. వీరభద్రాసనం

ఎలా చేయాలి:

పాదాలను వెడల్పుగా ఉంచి నిలబడండి.
కుడి పాదాన్ని బయటికి, ఎడమ పాదాన్ని కొద్దిగా లోపలికి తిప్పండి.
కుడి మోకాలిని 90 డిగ్రీల వద్ద వంచి, చేతులు సమాంతరంగా చాచండి.
2030 సెకన్లపాటు అలా ఉండండి

### 4. ఉత్కటాసనం

ఎలా చేయాలి:

పాదాలపై నిటారుగా నిలబడండి.
మోకాళ్లను వంచి, కుర్చీపై కూర్చున్నట్లుగా తుంటిని తగ్గించండి.
చేతులు పైకి ఎత్తండి.
2030 సెకన్లపాటు అలా ఉండండి.

### 5. భుజంగాసనం

ఎలా చేయాలి:

ముందుగా ఆసనం వేసేందుకు బోర్లా పడుకోవాలి.
అరచేతులను భుజాల క్రింద నేలపై పెట్టాలి.
చేతులను కిందికి నెడుతూ తలను మెల్లగా పైకి లేపాలి.
నడుము భాగాన్ని పైకి వంచాలి.
ఇలా 20 సెకన్లపాటు ఉండండి.

### 6. త్రికోణాసనం

ఎలా చేయాలి:

ముందుగా కాళ్లను దూరంగా ఉంచి నిలబడండి. నిదానంగా రెండు చేతులను కూడా భూమికి సమాంతరంగా పైకి లేపి ఉంచాలి. మోచేతులను వంచ కూడదు. అరచేతులను నేలవైపు ఉండే విధంగా చూడాలి. తర్వాత నిదానంగా గాలిని వదులుతూ కుడి చేతితో కుడి పాదాన్ని తాకే విధంగా మెల్లగా శరీరాన్ని వంచాలి.ఇదే సమయంలో ఎడమ అరచెయ్యిని పైకెత్తి నిటారుగా ఉంచాలి. శిరస్సు ఎడమ అరచేతి వైపు చూస్తూ ఉండాలి. తర్వాత శ్వాస పీలుస్తూ పైకి రావాలి. కుడి చేతివైపు ఏ విధంగా శరీరాన్ని వంచామో అదే విధంగా ఎడమ చేతి వైపు కూడా శరీరాన్ని వంచాలి. ఇలా 2030 సెకన్లపాటు ఉండాలి.

### 7. సేతు బంధాసనం

ఎలా చేయాలి:

ముందుగా వెల్లకిలా పడుకోవాలి. తర్వాత మెల్లగా మోకాళ్లను వంచాలి. మోకాళ్లను వంచి శ్వాస గట్టిగా తీసుకొని.. రెండు చేతులతో పాదాలను పట్టుకొని నడుమును పైకి ఎత్తాలి. మీకు వీలైనంత మేర నడుమును ఎత్తాలి.గడ్డానికి ఛాతి తగిలేంతలా నడుమును ఎత్తాలి. నడుము పైకి ఎత్తి ఉండగా.. శరీర భారం పాదాలు, మెడ, తల, భుజాలపై ఉంటుంది. ఈ సేతుబంధాసనంలో వీలైనంత సమయం ఉండాలి. ఆ తర్వాత మళ్లీ సాధారణంగా వెల్లకిలా పడుకున్న పొజిషన్‌కు రావాలి. ఇలా 30 సెకన్ల పాటు చేయాలి.
30 సెకన్లపాటు పట్టుకోండి.

### 8. పశ్చిమోత్తనాసనం

ఎలా చేయాలి:

నేలపై రెండు కాళ్లు చాచి కూర్చోండి. తర్వాత శరీరాన్ని ముందుకు వంచుతూ పొట్టను తొడలపై పెట్టాలి. అలాగే తలను మోకాళ్లపై ఆనించాలి. ఇప్పుడు రెండు చేతులను ముందుకు చాచి రెండు పాదాలను పట్టుకోవాలి. ఇలా 30 సెకన్లపాటు పట్టుకోండి.

### 9. కపోతాసనం

ఎలా చేయాలి:

మొదలు వజ్రాసనంలో కూర్చోవాలి. గాలి పీల్చుకుంటూ తలపైకి ఎత్తాలి. ఇలా చేస్తున్నప్పుడు ధ్యాస వెన్నెముక మీద కేంద్రీకరించాలి. ఇప్పుడు గాలి వదిలేస్తూ చేతులో బ్యాలెన్స్ చూసుకుంటూ మెల్లగా వెనక్కు వంగుతూ ఉండాలి. తలను భూమీ మీద ఆనించాలి. తర్వాత వెనక్కు వంగాక చేతులతో కాళ్లను పట్టుకోవాలి. కాళ్ల దగ్గరకు తలను తీసుకురావాలి. 20 30 సెకన్లపాటు అలా ఉండాలి.

### 10. శలభాసనం

ఎలా చేయాలి:

గడ్డం నేలపై ఆనించి, కొద్దిగా శ్వాస పీల్చి మొదట కుడికాలును మోకాలు వంచకుండా పైకి ఎత్తాలి. ఈ స్థితిలో కొన్ని క్షణాలున్న తర్వాత మెల్లగా కాలు నేలపై ఆనించాలి. ఇదే విధంగా ఎడమకాలితో చేయాలి. మూడేసి సార్లు ఒక్కొక్క కాలితో చేసిన తర్వాత, రెండు కాళ్ళను కలిపి ఒకేసారి పైకి ఎత్తి కొద్ది క్షణాలు ఆగాలి. 2030 సెకన్లపాటు ఇలా చేయాలి. ఈ భంగిమలను క్రమం తప్పకుండా ఆచరించడం వల్ల జీవక్రియ పెరుగుతుంది.





# మజ్జిగలో దీన్ని కలుపుకొని తాగండి..!

మజ్జిగ అంటే అందరికీ ఇష్టం ఉంటుంది. ఇది కేవలం పానీయం మాత్రమే కాదు. ఆరోగ్యానికి మేలు చేసే ఔషధం కూడా. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. దీనిని తాగడం వల్ల అనేక రోగాలు దూరమవుతాయి. ఇందులో జీలకర్ర కలుపుకొని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడడం, శరీరాన్ని చల్లబరచడం అనే ఆరోగ్య ప్రయోజనాలు దొరుకుతాయి. అసలు మజ్జిగలో జీలకర్ర కలుపుకొని తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**జీర్ణ సమస్యలు దూరం**

మజ్జిగలో జీలకర్ర కలుపుకొని తాగడం వల్ల జీర్ణక్రియ సమస్యలన్నీ దూరమవుతాయి. అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు దూరమవుతాయి. అలాగే శరీరంలోని అదనపు ద్రవాలను తొలగించడానికి ఈ జీలకర్ర మజ్జిగ ఎంతగానో ఉపయోగపడుతుంది. వాపును నివారిస్తుంది. చర్మం కాంతివంతంగా మెరిసే విధంగా చేస్తుంది. ముఖ్యంగా మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు దూరమవుతాయి. అలాగే జీలకర్రలోని యాంటీ యాక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కండరాల నొప్పులను తగ్గించేందుకు కూడా ఇవి ఎంతగానో సహాయపడుతుంది.

**జీలకర్ర మజ్జిగ తయారు చేయడం ఎలా?**

జీలకర్ర మజ్జిగ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు పెరుగు తీసుకోవాలి. అందులో కొద్దిగా జీలకర్ర పొడి, ఉప్పు, నీరు కలుపుకోవాలి. మీకు ఇష్టమైతే కొద్దిగా కారం కూడా కలుపుకోవచ్చు. ఆ మొత్తాన్ని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఆ మజ్జిగను సర్వ్ చేసుకుంటే జీలకర్ర మజ్జిగ సిద్ధమైనట్లే.

**శృంగారానికి కూడా**

మజ్జిగతో పాటు జీలకర్రలో కూడా శృంగానికి పనికొచ్చే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీలకర్ర మజ్జిగను తక్కువగా తీసుకోవడం వల్ల శృంగారంలో కింగ్ అవ్వొచ్చు. మీ భాగస్వామిని సంతృప్తి పరచొచ్చు. వెంటనే స్కలనం కాకుండా రతి క్రీడను ఎంజాయ్ చేయవచ్చు. మజ్జిగ జీలకర్రను తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. అయితే కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రం కొంత సమస్య తలెత్తే అవకాశం ఉంటుంది. అవేంటంటే? మజ్జిగలో లాక్టోస్ అనే పదార్థం ఎక్కువ మొత్తం ఉంటుంది. అయితే ఈ మజ్జిగ అంటే అసహనం ఉన్న వారికి ఈ జీలకర్ర మజ్జిగ తాగడం వల్ల వాంతులు వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పాటు అపానవాయువు, ఉబ్బరం, అతిసారం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే దీనిని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. చలికాలంలో మజ్జిగను ఎక్కువగా తీసుకోవడం శరీరం చల్లగా మారే అవకాశం ఉంటుంది. మజ్జిగ జీలకర్రను మితంగా తీసుకోవడం మంచిది. తాజాగా తయారు చేసిన మజ్జిగ జీలకర్రను తీసుకోవడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

# మిగిలిన అన్నంతో దోశలు చేసుకోండి..!

ప్రతి ఇంట్లోనే అన్నం మిగిలిపోవడం కామన్. అయితే ఈ అన్నం పడేయాలంటే చాలా మందికి మనస్కరించదు. అందుకే మిగిలిన అన్నంతో అనేక రకాల వంటలు చేసుకోవచ్చు. ఉదయం మిగిలిపోయిన అన్నాన్ని రాత్రి తినేందుకు ఎంతో మంది ఇష్టపడరు. నిజానికి రాత్రి వండిన అన్నం ఉదయం తింటే ఎంతో ఆరోగ్యం. అలాగే ఉదయం వండిన అన్నం రాత్రి తిన్నా కూడా ఆరోగ్యమే. వేసవికాలంలో అన్నం బయట ఉంచితే త్వరగా పాడైపోయే అవకాశం ఉంటుంది. కానీ చలికాలంలో అది త్వరగా పాడవదు. కాబట్టి ఆ అన్నం తినడం సురక్షితమే. మీకు మిగిలిపోయిన అన్నాన్ని తినడం ఇష్టం లేకపోతే వాటిని దోశలుగా మార్చేయండి. ఇవి చాలా టేస్టీగా ఉంటాయి. పైగా ఇన్స్టెంట్ దోశలు, కొబ్బరి చట్నీతో లేదా టమాటో చట్నీతో ఈ దోశలను తింటే చాలా రుచిగా ఉంటాయి. ఒక్కసారి మీరు చేసుకొని చూడండి. ఈ రెసిపీ మీ ఇంటిల్లిపాదికి నచ్చడం ఖాయం.

**కావలసిన పదార్థాలు**

మిగిలిపోయిన అన్నం - రెండు కప్పులు
నీరు - సరిపడినంత
వంటసోడా - అర స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
పుల్లని పెరుగు - ఒక కప్పు
గోధుమపిండి - ఒక కప్పు
ఉప్మా రవ్వ - ఒక కప్పు

**తయారీ విధానం...**

ముందుగా అన్నాన్ని పొడిపొడిగా ఉండేలా చూసుకోండి. మిక్సీలో ఈ అన్నాన్ని గోధుమ పిండిని వేసి బాగా కలపండి. అందులోనే నీళ్లను కూడా వేయండి. అలాగే పుల్లని పెరుగును కూడా వేసి బాగా కలపండి. ఈ మొత్తం మిశ్రమాన్ని పంపండి. దీన్ని ఒక గిన్నెలో వేయండి.

ఆ గిన్నెలోనే ఉప్మా రవ్వను కూడా వేసి బాగా కలుపుకోండి. రుచికి సరిపడా ఉప్పుని, వంట సోడాను కూడా వేయండి. దోశెలు వేయడానికి ఈ మిశ్రమం పలుచగా ఉండేలా చూసుకోండి. అవసరమైతే నీటిని కలపండి. ఈ మొత్తం మిశ్రమాన్ని ఒక పది నిమిషాలు పాటు పక్కన వదిలేయండి. ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి నూనె రాయండి. ఆ నూనె పై ఈ దోశల పిండిని పలుచగా వచ్చేలా వేసుకోండి. రెండు వైపులా కాల్చాక తీసి పక్కన పెట్టుకోండి. అంతే టేస్టీ దోశెలు రెడీ అయినట్టే. దీన్ని కొబ్బరి చట్నీతో తిన్నా అల్లం చట్నీతో తిన్నా టమోటా చట్నీ తో తిన్నా రుచిగా ఉంటాయి. అన్నం మిగిలిపోయినప్పుడు పడేయాల్సిన అవసరం లేకుండా ఇలా దోశలు వండుకుంటే రుచి అదిరిపోతుంది.



# 654.85 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వల పతనం..!



**న్యూఢిల్లీ:** భారతీయ విదేశీ మారక ద్రవ్యం నిల్వలు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల ఆరో తేదీతో ముగిసిన వారానికి భారత్ ఫారెక్స్ రిజర్వు నిల్వలు 3.235 బిలియన్ డాలర్లు తగ్గి 654.857 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. పలు వారాలుగా వరుస పతనం తర్వాత గత నెల 29తో ముగిసిన వారానికి 1.51 బిలియన్ డాలర్లు వృద్ధి చెందిన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 658.091 బిలియన్ డాలర్లకు చేరాయి. సెప్టెంబర్ నెలాఖరులో 704.885 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు చేరుకున్నాయని ఆర్బీఐ తెలిపింది.

ఈ నెల ఆరో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్సీఏస్) 3.228 బిలియన్ డాలర్లు తగ్గి 656.623 బిలియన్ డాలర్లకు చేరాయి. బంగారం రిజర్వు నిల్వలు 43 మిలియన్ డాలర్లు పతనమై 66.936 బిలియన్ డాలర్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్స్) 25 మిలియన్ డాలర్లు పతనమై 18.031 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. ఇక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మాత్రం 12 మిలియన్ డాలర్లు వృద్ధితో 4.266 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ తెలిపింది.

## భారీగా తగ్గిన బంగారం..



## అదే బాటలో వెండి..!

**న్యూఢిల్లీ:** జ్యువెల్లర్లు, కొనుగోలు దారుల నుంచి గిరాకీ రావడంతోపాటు జోరుగా విక్రయాలు సాగుతుండటంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం, వెండి ధరలు శుక్రవారం ఒక్కరోజే భారీగా తగ్గుముఖం పట్టాయి. మళ్లీ తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80 వేల దిగువకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన ధోరణి కూడా దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గడానికి మరో కారణంగా ఉంది. శుక్రవారం 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.1,400 తగ్గి రూ.79,500లకు పడిపోయింది. గురువారం తులం బంగారం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పడిపోయింది. డిసెంబర్ నెలలో భారీగా వెండి ధర పతనం కావడం ఇదే మొదటిసారి. గురువారం కిలో వెండి ధర రూ.97,000 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,400 పతనమై రూ.79,100 లకు చేరుకున్నది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.80,500 పలికింది.

మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.539 తగ్గి రూ.77,430లకు చేరుకుంది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.1,104 పతనమై రూ.91,529 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.60 డాలర్లు నష్టపోయి 2690.80 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్‌లో ఔన్స్ వెండి ధర 1.42 శాతం పతనంతో 31.17 డాలర్లు పలికింది.

## ఈక్విటీల్లో దోబూచులాట..

**తొలుత నష్టాలు.. ముగింపులో లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు**




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లలో శుక్రవారం ఇన్వెస్టర్లు, స్టాక్స్ మధ్య దోబూచులాట కొనసాగింది. శుక్రవారం ఉదయం ప్రారంభంలో నష్టాలతో మొదలైన స్టాక్స్ ట్రేడింగ్.. సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి లాభాలతో స్థిర పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30 843.15 పాయింట్ల లబ్ధితో 82,133.12 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 219.60 పాయింట్ల లాభంతో 24,768.30 పాయింట్ల వద్ద ముగిసింది.

బీఎస్ఈ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 81 వేల దిగువకు పడిపోయి 80,712.63 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,382.40 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. నిఫ్టీ బ్యాంక్ 375 పాయింట్లు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంకు, మెటల్, ఫైనాన్సియల్, ప్రైవేట్ బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.

నిఫ్టీలో భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐటీసీ షేర్లు లాభాలతో ముగిశాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ తదితర స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో నష్టాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్, బీఎస్ఈ మిడ్ క్యాప్ ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, టెలికం ఇండెక్స్‌లు లాభ పడ్డాయి. మెటల్, మీడియా ఇండెక్స్‌లు 0.5 శాతం వరకూ నష్టపోయాయి.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలా సీతారామన్..

**వరుసగా ఆరోసారి చోటు**



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో చోటు సాధించారు.

ఫోర్బ్స్ ఏటా వ్యాపారం, వినోదం, రాజకీయ, దాతృత్వం తదితర రంగాల నుంచి ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌లను విడుదల చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం ముగ్గురికి చోటు దక్కింది. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఆరో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం.




# బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్..

# గబ్బా టెస్ట్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన




**బ్రిస్బేన్:** ఐదు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో భాగంగా భారత్ ఆస్ట్రేలియా మధ్య శనివారం మూడో టెస్ట్ జరుగనున్నది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. రెండు టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకోవడంతో స్కాట్ బోలాండ్‌ను పక్కన పెట్టింది. అడిలైడ్ డే-నైట్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో బోలాండ్‌కు తుది జట్టులో స్థానం కల్పించిన విషయం తెలిసిందే.

కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ బోలాండ్ అడిలైడ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తు చేశారు. గబ్బా టెస్ట్‌కు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. దురదృష్టవశాత్తు అతను గత 18 నెలల్లో బెంచ్‌పైనే ఎక్కువ సమయం గడిపాడని పేర్కొన్నారు. తుదిజట్టులో స్థానం దొరిగినప్పుడల్లా రాణించాడన్నాడు. ఎంసీజీలో నాల్గో టెస్ట్‌కు అతను ఆడే అవకాశం ఉందని చెప్పాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్‌స్కీ మాట్లాడుతూ మ్యాచ్ కోసం భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

సాధారణంగా సీజన్ ప్రారంభంలో పిచ్‌లు కొంచెం కొత్తగా ఉంటాయని.. అదే సమయంలో ఎక్కువ వేగం, బౌన్స్ కలిగి ఉంటాయన్నారు. సాధారణంగా ప్రతిసారీ ఇలాంటి పిచ్‌నే సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడి పిచ్‌పై వేగంతో పాటు బౌన్స్‌ను రాబట్టవచ్చని పేర్కొన్నారు. గబ్బాకు మంచి చరిత్రే ఉన్నది. పేస్, బౌన్స్‌కు స్వర్గధామం కాగా.. పిచ్‌పై బ్యాటింగ్ చేయాలంటే ఆసీస్ ప్లేయర్లు సైతం జంకుతారు. ఈ పిచ్‌పై ఎన్నో లో-స్కోరింగ్ మ్యాచులు నమోదైయ్యాయి. ఇప్పటి వరకు గబ్బా వేదిక టీమిండియా ఏడు టెస్ట్‌లు ఆడింది. ఇందులో ఐదింట ఓడిపోగా.. ఒక్కసారి విజయాన్ని నమోదు చేసింది. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. 2021లో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.

## గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించిన సీఎం స్టాలిన్



**చెన్నై:** ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు.. 5 కోట్లు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో.. గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు సీఎం స్టాలిన్. వరల్డ్ టైటిల్ సాధించిన గుకేశ్‌ను ఆయన మెచ్చుకున్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. చెస్ టైటిల్ విజేత గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. 18 ఏళ్ల వయసులోనే చాంపియన్ అయ్యాడు గుకేశ్. ఆ టైటిల్‌ను అందుకున్న అతిపిన్న వయస్కుడిగా అతను రికార్డు సృష్టించాడు.

## బ్రిస్బేన్‌లో విరుష్క జంట సందడి..

**లంచ్‌ను ఆస్వాదిస్తూ..**

**న్యూఢిల్లీ:** స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం విరాట్ అక్కడికి వెళ్లారు. భార్య అనుష్క శర్మ, పిల్లలు వామిక, అకాయ్‌తో కలిసి బ్రిస్బేన్‌లో ఉంటున్నారు. ఈ సందర్భంగా ఖాళీ సమయంలో ఫ్యామిలీతో విరాట్ టైమ్ స్పెండ్ చేస్తున్నారు.





తాజాగా ఈ జంట బ్రిస్బేన్‌లోని బ్లూయీస్ వరల్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా టేస్టీ లంచ్‌ను ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అనుష్క శర్మ ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. శాండ్‌విచ్, ఫ్రెంచ్ ఫ్రైస్ తింటున్న ఫొటోలను పంచుకుంది. ఈ ఫొటోలకు 'బెస్ట్ డే ఎవర్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటోల్లో విరుష్క జంట నవ్వులు చిందిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు పాల్గొంటోన్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు కోసం భారత్ సన్నాహాలు మొదలుపెట్టింది. అడిలైడ్ డే అండ్ నైట్ టెస్టులో భారీ ఓటమి తర్వాత టీమ్‌ఇండియా సిరీస్‌లో మళ్లీ పుంజుకునేందుకు పట్టుదలతో కనిపిస్తున్నది. బ్రిస్బేన్ వేదికగా ఈనెల 14 నుంచి మొదలయ్యే మూడో టెస్టు కోసం అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. విరాట్‌కోహ్లీ, యశస్వి జైస్వాల్, కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్ పంత్, ఆకాశ్‌దీప్‌సింగ్, యశ్ దయాల్, హర్షిత్‌రానా తదితర ఆటగాళ్లు స్టేడియంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను కొత్తగా ప్రారంభిస్తాం

**శుభ్‌మన్ గిల్**



**బ్రిస్బేన్:** బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా శనివారం నుంచి బ్రిస్బేన్ వేదికగా మూడో టెస్ట్ జరుగనున్నది. ఐదు టెస్ట్ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా-ఆస్ట్రేలియా చెరో మ్యాచ్‌లో విజయం సాధించారు. పెర్త్ టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇక అడిలైడ్‌లో జరిగిన డే-నైట్ టెస్ట్‌లో ఆసీస్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంకా మూడు టెస్టులు జరిగాల్సి ఉన్నది. గబ్బా వేదికగా మూడో టెస్ట్ మొదలవనున్నది. ఈ సందర్భంగా టీమిండియా బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్రిస్బేన్‌లో టెస్ట్ నుంచే టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌గా కొత్తగా ప్రారంభిస్తామని చెప్పాడు. అడిలైడ్‌లో ఓటమితో భారత్ నిరాశకు గురైందని గిల్ పేర్కొన్నారు. జట్టులో వాతావరణం సానుకూలంగా ఉందని, బ్రిస్బేన్‌లో జరిగిన పార్టీలో జట్టు పాల్గొందని.. డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం బాగుతుందని తెలిపాడు.

గురువారం జరిగిన డిన్నర్‌లో జట్టు సరదాగా గడిపిందని చెప్పాడు. అడిలైడ్ టెస్ట్ అంచనాల ప్రకారం జరుగలేదని.. కానీ, ఇకపై జరుగబోయే సిరీస్‌ని మూడు టెస్టుల సిరీస్‌గానే పరిగణించనున్నట్లు పేర్కొన్నాడు. బ్రిస్బేన్‌లో విజయం సాధిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో పైచేసి సాధించవచ్చని పేర్కొన్నారు. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైందని.. కానీ, ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతామని చెప్పారు. 2021 సిరీస్ సమయంలో అడిలైడ్ టెస్ట్‌లో 36 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత.. మళ్లీ కోలుకొని భారత్ సిరీస్‌ను కైవసం చేసుకున్నది. గత టెస్ట్ సిరీస్‌లో పంత్ 89, గిల్ 91 పరుగులు చేయడంతో భారత్ 328 పరుగుల లక్ష్యాన్ని అందుకున్నది. 33 సంవత్సరాల తర్వాత గబ్బా వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓడించింది. గబ్బా పిచ్ బాగుందని.. జట్టు స్టేడియానికి చేరిన తర్వాత అందరూ ఒక రౌండ్ వేసి పరీక్షించినట్లు తెలిపాడు. ఆడే సమయంలోనే పిచ్ గురించి మరింత తెలుస్తుందని చెప్పుకొచ్చారు.





# రాబిన్ హుడ్ డిసెంబర్ 25కు వచ్చేనా?

మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్లో రూపొందిన 'పుష్ప 2' డిసెంబర్ 5న రిలీజ్ కాగా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతుంది. తక్కువ టైంలోనే వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి బాక్సాఫీస్ వద్ద చరిత్ర సృష్టించింది. వీకెండ్ తర్వాత టికెట్ రేట్లు తగ్గించడం వల్ల.. తెలుగు రాష్ట్రాల్లో కూడా బుకింగ్స్ బాగున్నాయి. జనవరి మొదటి వారం వరకు 'పుష్ప 2' స్ట్రాంగ్ గా రన్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో 'మైత్రి' మూవీ మేకర్స్ కు సంబంధించి డిసెంబర్ 25న విడుదల కావాల్సిన తమ నెక్స్ట్ మూవీ 'రాబిన్ హుడ్' ను వాయిదా వేసే పనుల్లో ఉన్నారని సమాచారం. ఇప్పుడు కనుక ఆ సినిమాని పోస్ట్ పోన్ చేస్తే.. దాదాపు 3 నెలల వరకు మంచి రిలీజ్ డేట్ దొరకడం కష్టం. అలా అని డిసెంబర్ 25న రిలీజ్ చేస్తే 'పుష్ప 2' మ్యానియాలో కొట్టుకుపోయే ప్రమాదం కూడా ఉంది. దీంతో 'మైత్రి' వారు డిసెంబర్ 25న విడుదల కావాల్సిన తమ నెక్స్ట్ మూవీ 'రాబిన్ హుడ్' ను వాయిదా వేసే పనుల్లో ఉన్నారని సమాచారం. ఇప్పుడు సినిమాని పోస్ట్ పోన్ చేస్తే.. దాదాపు 3 నెలల వరకు మంచి రిలీజ్ డేట్ దొరకడం కష్టం. అలా అని డిసెంబర్ 25న రిలీజ్ చేస్తే 'పుష్ప 2' మేనియాలో కొట్టుకుపోయే ప్రమాదం కూడా ఉంది.

# శారీలో అనసూయ అందం మెస్మరైజ్

తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది. అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ "హంస అందం" అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది. అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అనసూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు.





# రెమ్యూనరేషన్ పెంచేసిన రష్మిక?

పాన్ ఇండియా హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్‌తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన. 'పుష్ప' సినిమా తర్వాత రష్మిక క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో పాటు ఆమె తన రెమ్యూనరేషన్ కూడా పెంచేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పుష్ప 2 1000 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. యానిమల్ మూవీ కూడా 900 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. 'పుష్ప 2' సినిమా ఏకంగా ఆరు రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్ లో చేరింది. ఈ సినిమా లాంగ్ రన్ లో 1500 కోట్ల వరకు వసూలు చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో రష్మిక లక్కీ చార్మ్ గా మారిపోయింది. ఓ వైపు తన అందంతో అందరిని ఆకట్టుకుంటూనే మరో వైపు నటనతో కూడా ప్రేక్షకులని ఫిదా చేస్తోంది. అందుకే రష్మికకి సాలీడ్ క్రేజ్ వచ్చేసింది. ఆమె రెమ్యునరేషన్ కూడా అమాంతం పెంచేసింది. అయిన కూడా స్టార్ హీరోల ఫస్ట్ ఛాయస్ గా ఈ బ్యూటీ ఉంది. ఇదిలా ఉంటే రష్మిక మరోసారి రణబీర్ కపూర్ తో 'యానిమల్ పార్క్' మూవీలో స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. యానిమల్' కి సీక్వెల్ గా తెరకెక్కనున్న సినిమా కావడంతో 'యానిమల్ పార్క్' పైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మొదటి సినిమాకి మించిన క్యారెక్టర్ తో ఈ సీక్వెల్ ఉండబోతోందనే హింట్ ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఇచ్చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన ఈ 'యానిమల్ పార్క్' గురించి కొన్ని హిట్స్ ఇచ్చింది. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఈ సీక్వెల్ స్టోరీ వన్ లైన్ ఆర్డర్ చెప్పారని తెలిపింది. ఈ సీక్వెల్ మొదటి సినిమా కంటే మరింత అడ్వాన్స్ వెర్షన్ గా ఉంటుందని రష్మిక చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో రణబీర్ కపూర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రష్మిక చెప్పింది.



# బిగ్ బాస్ విజేతపై ఉత్కంఠ

## నిఖిల్, గౌతమ్ మధ్య తీవ్ర పోటీ

బిగ్ బాస్ సీజన్ 8 మరో మూడు రోజుల్లో ముగుస్తుంది. ఈ సీజన్ మొదటి నుంచి అన్ లిమిటెడ్ ట్విస్ట్ అండ్ టర్న్ అని చెబుతూ అనుకున్నట్టుగానే ఆడియన్స్ ని ఎంటర్ టైన్ చేస్తూ వచ్చారు. ఈ సీజన్ వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ ముందు వరకు ఆట ఒకలా ఉంటే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ తర్వాత మరోలా మారింది. ముఖ్యంగా అవినాష్, రోహిణిల వల్ల హౌస్ లో ఎంటర్టైమెంట్ అదిరిపోయింది. వారిద్దరు లేకపోతే ఈ సీజన్ చాలా బోరింగ్‌గా సాగేది. ఇక నిఖిల్, పృథ్వీ, ప్రేరణ, నబీల్ లతో పాటు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ లో గౌతం, అవినాష్ బెస్ట్ ఆట ఆడారు. అందుకే ఫైనల్ ఫైవ్ లో నిఖిల్, గౌతం, అవినాష్, ప్రేరణ, నబీల్ నిలిచారు. వీరిలో టైటిల్ ఫైట్ లో నిఖిల్ వర్సెస్ గౌతం ఫైట్ నడుస్తుంది. ఐతే ఈ సీజన్ లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన గౌతం కు బయట ఎక్కువ ఫాలోయింగ్ ఏర్పడింది. వైల్డ్ కార్డ్ గా వచ్చిన అతను రెండో వారమే వెళ్లాల్సి ఉన్నా లక్కీగా సేఫ్ అయ్యాడు. అప్పటి నుంచి గౌతం ఎత్తుకి పైఎత్తు అనిపించేలా టాస్కుల్లో గెలిచినా గెలవకపోయినా తన ఆవేశంతో అవతల వారిని టార్గెట్ చేస్తూ ఆడియన్స్ దృష్టిలో పడ్డాడు.బిగ్ బాస్ సీజన్ 8 టైటిల్ ఫైట్ గౌతం, నిఖిల్ ల మధ్య జరుగుతుంది. ఈ ఇద్దరికి ఆడియన్స్ నుంచి సూపర్ సపోర్ట్ లభిస్తుంది. ఇద్దరికీ విన్నర్ అయ్యే క్వాలిటీస్ ఉన్నాయి. ఐతే నిఖిల్ మొదటి నుంచి హౌస్ లో ఉంటూ టాస్కుల్లో తన బెస్ట్ ఇస్తూ వచ్చాడు. అతను మధ్యలో అమ్మాయిల విషయంలో కాస్త రాంగ్ గా పోట్రే చేయబడ్డాడు. నిఖిల్ ఫ్యాన్స్ అంతా కూడా అతనికే సపోర్ట్ చేస్తూ గెలిపించాలని చూస్తున్నారు. మరోపక్క గౌతం ఫాలోవర్స్ కూడా అతన్ని గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు బిగ్ బాస్ లో తెలుగు కంటెస్టెంట్ గెలవాలని గౌతమ్ ని ప్రోత్సహిస్తున్నారు. బిగ్ బాస్ హౌస్ లో భాష ప్రాతిపదికన చూస్తూ తెలుగు వాడు కాబట్టి గౌతమ్ ను గెలిపించాలని సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు. టైటిల్ రేసులో వీరిద్దరి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఎవరు గెలిచినా చాలా తక్కువ రేషియోతో గెలిచే అవకాశం ఉందని తెలుస్తుంది.బిగ్ బాస్ సీజన్ 8 ఫైనల్ ఎపిసోడ్ లో ఎవరిని విన్నర్ గా అనౌన్స్ చేస్తారు.. ఎవరిని రన్నర్ చేస్తారన్నది ఆసక్తికరంగా ఉంది. ఏది ఏమైనా బిగ్ బాస్ సీజన్ 8 లో విన్నర్ గురించి ఎవరికి వారే తమ ఎక్స్ పెక్టేషన్స్ చెబుతున్నారు. సోషల్ మీడియాలో విన్నర్ ఎవరన్న దాని మీద ఒక రేంజ్ లో డిస్కషన్స్ నడుస్తున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.